# త్రివేణి పాఠశాలలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



4

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 24 ఆగష్టు 2024 తెలంగాణ రాష్ట్రప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# టిఎన్‌జిఓస్ సభత్వ నమోదు షురూ

### త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

టిఎన్‌జిఓస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా ఇంటిగ్రేటడ్ కలెక్టరెట్‌లో శుక్రవారం ఘనంగా ప్రారంబమైంది. ఈసందర్భంగా తొలుత డిఎంఎచ్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మొదటి సభ్యత్వంను కార్యాలయం సూపరింటెండెంట్ రాజేందర్ కు ఆడహాక్ కమిటీ కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అర్హత ఉన్న ప్రతీ ఉద్యోగికీ సభ్యత్వం అందజేయనున్నట్టు తెలిపారు. మొదటి సభ్యత్వం వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగికి అందజేయడం మిగతా 2లో..





## నిబంధనలు పాటించని నర్సరీలపై కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధుసూధన్

3



## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడలకు గార్ల మండల క్రీడాకారులు ఎన్నిక..

2

## మల్లు నందిని చేతుల మీదుగా సైకిళ్లు పంపిణీ

5



## గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలను నివారించాలి

- పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్..
- పి.వై.ఎల్ ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలో ప్రభాత బేరి..

5



# టిఎన్‌జిఓస్ సభత్వ నమోదు షురూ

(మొదటిపేజీ తరువాయి..)

హర్షదాయకమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తాలుకా యూనిట్లు, ఖమ్మం టౌన్, కమిటీలలో సైతం తమ సభ్యత్వాలు త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నట్లు అయన పేర్కొన్నారు.. అనంతరం కమిటీ సభ్యులు డి సి ఎచ్ ఎస్ కార్యాలయం, సోషల్ వెల్ఫేర్, ఎస్ సి కార్పొరేషన్, బి సి కార్పొరేషన్, ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయాల్లోని ఉద్యోగులకు సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యాక్రమంలో కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ తో పాటు కమిటీ సభ్యులు జడ్ ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, శ్రీధర్ సింగ్, లలిత కుమారి, టి ఎన్ జి ఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్,



ఆయుష్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు సగ్గుర్తి ప్రకాశరావు, పెద్దినేని రాధాకృష్ణ, తాళ్లూరి శ్రీకాంత్, భద్రం, రవి, సలాం, పవన్, మన్మధరావు, ముఖీద్ పి రవి, సత్యనారాయణ, పులి మురళి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి సతీమణి ఆశీర్వాదం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** నగరంలోని బురహాన్ పురానికి చెందిన కొండపల్లి ఉపేందర్ రెడ్డి కుమార్తె వివాహం స్థానిక ఎస్ ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి హాజరై నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడలకు గార్ల మండల క్రీడాకారులు ఎన్నిక..

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల బాస్కెట్ బాల్ అసోసియేషన్ నుండి నిన్న తేది 18-08- 2024 న మహబూబాబాద్ జిల్లాలో అండర్ 16 విభాగంలో జరిగినటువంటి బాస్కెట్ బాల్ క్రీడల సెలక్షన్లో గార్ల మండలానికి చెందిన క్రీడాకారులు పురుషుల విభాగంలో ఉప్పరి ధనుష్ సిదార్థ, ఎండీ తౌసిఫ్ రజా, పిల్లలమర్రి వెంకట్ సాయి, సెలెక్ట్ అయ్యారు అలాగే మహిళా విభాగంలో ఎదులూరి లక్ష్మి, కామిని రక్షిత, విరు కూడా సెలెక్ట్ అయ్యారు వీరు తేది 24- 08- 2024 న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడా సెలక్షన్లకు వెళ్ళనున్నారని మహబూబాబాద్ జిల్లా క్రీడా కోచ్ కుమార్ తెలిపారు. గార్ల మండల బాస్కెట్ బాల్ అసోసియేషన్ నుండి సెలెక్ట్ అయినటువంటి వీరిని గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ గార్ల మండల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ గార్ల మండల ప్రముఖులు ప్రశంసించారు. అలాగే వీరిని గార్ల మండల బాస్కెట్ బాల్ సీనియర్ క్రీడాకారులు



అభినందించారు అతి కొద్ది కాలంలోనే క్రీడల పట్ల మక్కువతో నేర్చుకొని సరియైన వసతులు లేకున్నా ఉన్న దాంట్లోనే నేర్చుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆడుతున్నటువంటి క్రీడాకారులను కొనియాడారు. కావునా గార్ల హై స్కూల్ ఆవరణంలో ఉన్నటువంటి ఈ యొక్క బాస్కెట్బాల్ క్రీడా మైదానంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందించి మాకు సిమెంట్ కోర్టు సాంక్షన్ ఇస్తారని దానికి సాంక్షన్ అయినటువంటి సిసికోర్టుని త్వరగా వేయిస్తారని ఆశతో ఎదురు చూస్తున్నమని దానివలన క్రీడల పట్ల మక్కువ పెరిగి, ఇంకా క్రీడాకారుల్లో ఉత్సాహం పెరిగి నైపుణ్యతగల క్రీడాకారులను బయటికి తీసుకురగలము.కావున మా యొక్క కోరికను మన్నించి బాస్కెట్ బాల్ క్రీడా మైదానం లో సీసీ కోర్టు చేయించగలరని కోరుతున్నామని క్రీడాకారులు తెలిపారు. అసోసియేషన్ చైర్మన్: వి.రామన్న సార్, వైస్ చైర్మన్ హై స్కూల్ హెడ్మాస్టర్ నరసింహ రావు ప్రెసిడెంట్: చలమల నటేష్ (సీఐ ఆఫ్ పోలీస్), సెక్రెటరీ: సూత్రపు జయశంకర్, వైస్ ప్రెసిడెంట్: కత్తుల ప్రశాంత్, తోడేటి రాము, గిన్నారపు శేఖర్ జాయింట్ సెక్రెటరీ:ఉప్పరి శ్రీనివాస్, బుర్ల చంద్రశేఖర్(కోచ్), రెడ్డిమాల్ల ఉమేష్, ట్రెజరరీ: రావుక ఆసీస్ జెన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్: అలవాల పవన్ సుమంత్,ఇజాస్ (కోచ్), జిల్లా నాగరాజు, మహేష్, గాదపాటి నరసింహారావు, యేష మల్ల రాజశేఖర్, సీనియర్ క్రీడాకారులు వినోద్, సుమన్, చక్రి ,క్రాంతి, వీరందరు కూడా వీరి పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించండి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. శు క్రవారం మధిర మండల తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి అర్జీల పరిష్కారం, ఓటరు జాబితా సవరణ పై రెవెన్యూ అధికారులతో మధిర నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తులను రోజువారి లక్ష్యం ఏర్పరచుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, సోమవారం స్వీకరించిన దరఖాస్తులు, ఆ వారంలోనే, శుక్రవారం లోగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయమై కారణాలు అర్జీదారునికి తెలుపాలన్నారు. ఓటరు జాబితా సవరణలో పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ఇంటింటి సర్వే పటిష్టంగా జరగాలని, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో మధిర నియోజకవర్గ తహసీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాగూర్‌లో ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ ఇంటర్ 2024 మరియు 2025 వ విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ తెలిపారు. చదువుపై ఆసక్తి ఉండి చదువు మధ్యలో మానేసిన వారికి, గృహిణులకు,పదోన్నతులు ఉపాధి అవకాశాలు పొందగోరే వారికి ఓపెన్ స్కూల్ విద్యా విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆశక్తి గల అభ్యర్థులు ఆఫీసుకు వచ్చి సంప్రదించగలరు. 9440504644, 9014584714.. 9948707632 నెంబర్లకు ఫోన్ చెయ్యవచ్చని తెలిపారు.

# నిబంధనలు పాటించని నర్సరీలపై కఠిన చర్యలు తప్పవు

- **జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధుసూధన్**



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇటీవల కాలంలో రైతులు మిర్చి, కూరగాయలు మొదలైన పంటలకు విత్తనం బదులుగా నారు మొక్కలను స్థానిక నర్సరీలలో కొనుగోలు చేసి సాగుచేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంవారు కల్తి నారుని అరికట్టి ఆరోగ్యకరమైన నారును రైతులకు అందుబాటులో తెచ్చేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా నర్సరీ రిజిస్ట్రేషన్ చేయుటకు నర్సరీ క్రమబద్దీకరణ 2017 అమలు కొరకు ఆదేశాలు జారీచేసారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధుసూధన్ నర్సరీ చట్టం గురించి వివరించారు. గురువారం మధిర మండలంలోని పలు మిరప నర్సరీలను తనిఖీ చేసి జిల్లాలోని నర్సరీ యజమానులకు పలు సూచనలు చేసినారు. నర్సరీ చట్టం 2017 ప్రకారం లైసెన్స్ లేకుండా నర్సరీలు నిర్వహించకూడదనీ, ప్రభుత్వ ఆమోదం పొందిన కంపెనీల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. నర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్ధతులు, సూచనలు మరియు నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలి. రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలనీ, రైతుకు సంబంధించిన విత్తనాలు, విత్తిన వాటికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలనీ, నర్సరీ రిజిస్టర్లు (5 రిజిస్టర్లు) పూర్తి వివరాలతో మెయింటెన్ చేయాలని వి.మధుసూదన్ తెలిపారు.నర్సరీ లైసెన్స్ నంబరుతో ముద్రించిన బిల్లు మాత్రమే కొనుగోలుదారుకు/రైతులకు ఇవ్వాలనీ, నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దు. నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారిపై నకిలీ విత్తనాలతో నారు పోసిన వారిపై రూ.50,000-/ (అక్షరాల యాభై వేల రూపాయలు మత్రమే) జరిమానా లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా రెండు కూడా విధించి, నర్సరీ లైసెన్సును శాశ్వతంగా రద్దుపరిచి నర్సరీని సీజ్ చేస్తామని హెచ్చరించారు. నూతనంగా నర్సరీలు ఏర్పాటు చేసుకున్న వారు అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకొన్నారు, నిబంధనలు అతిక్రమించి నర్సరీలను నిర్వహించే వారిపై రాష్ట్ర ఉద్యాన నర్సరీల చట్టం ప్రకారం జివో.నెం.8 లోని నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యలపై పోరాడటమే కమ్యూనిస్టుల కర్తవ్యం



**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను చైతన్యపరిచి పోరాడటమే కమ్యూనిస్టులు కర్తవ్యం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ పేర్కొన్నారు. బాజు మల్లాయిగూడెం మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు కరపటి రాములు గారి 11వ వర్ధంతి సభ వజ్జ రామారావు అధ్యక్షతన జరగా ఆయన మాట్లాడుతూ చీమలపాడు ఏరియాలో సిపిఎం పార్టీని నిర్మించడంలో ఏలూరు లక్ష్మీనారాయణ నాయకత్వంలో కరపటి రాములు కీలకపాత్ర పోషించారని కొనియాడారు. గిరిజన,గిరిజనేతర పేదలకు భూమి ఉంటేనే వారి కుటుంబాలు గడుస్తాయని పోడు భూములను నరికించి పోలీసు నిర్బంధాలను ఎదిరించి పోరాడారని పోడు భూములపై గిరిజన గిరిజనేతర పేదలకు హక్కు కలిగించడం కోసం సర్పంచ్ గా నిరంతర సేవలందించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల రుణమాఫీ పథకం అనేక షరతులు పెట్టి గిరిజన పేద రైతులకు వర్తింపజేయకుండా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని దీనికి వ్యతిరేకంగా రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర మాట్లాడుతూ నేడు దేశంలో మహిళలకు రక్షణ లేదనడానికి పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్ పై హత్యాచారం - హత్య, మహారాష్ట్రలో నాలుగు సంవత్సరాల పసికందులపై అత్యాచారం ఒంటి ఘటనలు నిరూపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు సురభాక ధనమ్మ,మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి, పార్టీ సీనియర్ నాయకులు రాచబంటీ పుల్లయ్య, కరపటి లక్ష్మయ్య బచ్చల వెంకన్న, ఈసం వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్, ధరావత్ రవి, అంగడి వెంకన్న బానోతు.లాలు, భూక్య చంద్యా, భూక్య శీను మరియు కరపటి రాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు బోనకల్ మండలంలో మల్లు నందిని పర్యటన



**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** బొనకల్ మండల కేంద్రంలో నేడు ఉదయం 11 గంటలకు దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మధిర మండలం చిలుకూరు గ్రామంలో సాయంత్రం 5 గంటలకు స్కూల్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తారు. మధిర పట్టణంలో రాత్రి 7 గంటలకు లడక్ బజారు నందు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు కార్యక్రమంలో పాల్గొంటారు. పైన తెలిపిన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ అనుబంధ సంఘ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇన్చార్జులు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## రూ 2లక్షలు ఋణ మాఫీ చేయాలి...

- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్**



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు రైతాంగానికి ఇచ్చిన రెండు లక్షల రూపాయల రుణ మాఫీ వాగ్దానాన్ని అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఏఐపికెఎస్ వైరా మండల కమిటీల ఆధ్వర్యంలోశుక్రవారం వైరా తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తాహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా,పార్టీ రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య, పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జునరావు మాట్లాడుతూ,రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఎలాంటి నిబంధనలు పెట్టకుండా ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు బ్యాంకులలో ఎంత అప్పు ఉన్నప్పటికీ రెండు లక్షల రూపాయలకు తప్పకుండా రుణమాఫీని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కింది అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయాలని వారు పిలుపు కోరారు. లేనియెడల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కొత్త రుణాలు కూడా బ్యాంకులలో ఇవ్వడం లేదని ఇది సరైన విధానం కాదని వారు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అమలు కాని వాగ్దానాలు ఎన్నో చేయడం వలన ఆచరణలో నమ్మిన ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఇలాంటి పాలకులిచ్చే వాగ్దానాలను మానుకోవాలని వారు కోరారు.పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు,డివిజన్ నాయకులు కె దర్గయ్య, కన్నెగంటి వెంకట్, గురునాధం, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం యుద్ధ ప్రాతిపదికన : అదనపు కలెక్టర్ మధుసూదన్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. శుక్రవారం మధిర మండల తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి అర్జీల పరిష్కారం, ఓటరు జాబితా సవరణ పై రెవెన్యూ అధికారులతో మధిర నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తులను రోజువారి లక్ష్యం ఏర్పరచుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, సోమవారం స్వీకరించిన దరఖాస్తులు, ఆ వారంలోనే, శుక్రవారం లోగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయమై కారణాలు అర్జీదారునికి తెలుపాలన్నారు. ఓటరు జాబితా సవరణలో పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ఇంటింటి సర్వే పటిష్టంగా జరగాలని, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా ప్రణాళికాబద్ద చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో మధిర నియోజకవర్గ తహసీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి





**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 70 శాతం రైతులకు రుణమాఫీ పోందలేని పరిస్థితి ఏర్పడింది అని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు డిమాండ్ చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని, రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహాణి నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రెండు లక్షల రూపాయ లు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రెండు లక్షల రూపాయ లు రైతు ఎకౌంటు కు జమ చేయాలని, బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ శుక్రవారం వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమ ంలో చింత నిప్పు చలపతిరావు మల్లెంపాటి రామారావు, ఎస్ కె లాల్ మహ్మద్, మద్దెల రవి, సుంకర సుధాకర్, సోసైటి వైస్ చైర్మన్ కొణితెన కోటేశ్వరరావు, కౌన్సిలర్ నాగేశ్వరరావు కిలారు శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివ రావు, మేడా శరబంధి, పారుపల్లి కృష్ణారావు కురుగుంట్ల శ్రీనివాసరావు మాడపాటి మల్లిఖార్జున్ సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం దామా వెంకటేశ్వరరావు, పాషా,అప్పం సురేష్, కామినేని రవి,హరి వెంకటేశ్వరరావు, పారుపల్లి శ్రీనాధ్, బాణాల శ్రీనివాసరావు, నల్లమల కోటేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, తూము సుధాకర్ బాజ్జోజ్ రమణ, గుమ్మా నరసింహరావు వడ్లమూడి మధు, నల్లమోతు రాజా బాబు ఆళ్ళ శ్రీనివాస్,యనమద్ది రామకృష్ణ కొంగర సుధాకర్ సామినేని బాబు చిత్తారు మురళి, ఎస్ కె మజీద్ బీ తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ సిద్దినేని గ్రామానికి చెందిన లబ్ధిదారులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య పట్టణ కాంగ్రెస్ నాయకులు కోట డేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు మొదలగువారు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** గత సంవత్సరం ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతమైంది.ఆ సందర్భంగా భారత ప్రభుత్వము ప్రతి సంవత్సరం ఆగస్టు 23వ తేదీని జాతీయ అంతరిక్ష దినోత్సవం గా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు దేశం అంతటా అంతరిక్ష దినోత్సవ వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో విద్యార్థులకు అంతరిక్ష దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, పోటీలను నిర్వహించడం జరిగింది. విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ-ఇస్రో ప్రపంచంలోనే అత్యంత ప్రముఖమైన సంస్థగా ఎదిగిందని సుమారు 104 ఉపగ్రహాలను ఒకేసారి అంతరిక్షంలోకి ప్రవేశపెట్టగలిగేంత గొప్ప సంస్థగా ఎదిగిందని కొనియాడారు చంద్రయాన్ 3 విజయవంతం అవడంతో ప్రపంచంలోనే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యుత్తమ సంస్థగా గుర్తింపబడిందని ఆయన కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా ఎదిగిందని దీనితో భారత ప్రజల అందరూ ప్రపంచం ముందు అత్యంత గర్వోత్సాహాలతో తలెత్తుకు నిలబడినారని అన్నారు. విద్యార్థుల చేత జయహో ఇస్రో జయహో ఇస్రో అనే నినాదాలు ఇప్పించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండల పరిధిలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాటూరు పేట వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటా వైద్య పర్యవేక్షుల సమక్షంలో వైద్య సిబ్బంది,ఆశాలు అంగన్వాడి ఐకెపి ,పంచాయతీరాజ్ కార్యదర్శులు, పంచాయతీ గుమస్తాలు ,మున్సిపాలి గుమస్తాలు ఇంటింటా తిరిగి డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ గర్భిణీ స్త్రీలను గుర్తించి ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ కోసం సలహాలు సూచనలు తెలియజేశారు. ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ కాచి చల్లార్చిన నీటిని త్రాగమని ,వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోమని , పద్దు రసాలు ,మజ్జిగ ,నిమ్మరసం ,బత్తాయిలు ,గంజి ,కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ప్రతి ఇంట్లో ఉండే వర్షపునీటి నిల్వలను తొలగించాలని ,పనికిరాని పాత కుండలు, డ్రమ్ములు, ట బ్బులు, రోలు,టైర్లు ఎప్పటికప్పుడు తీసేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమము ప్రజల భాగస్వామ్యంతో ప్రజల కోసం వారి ఆరోగ్య పరిరక్షణ కోసం లైన్ డిపార్టెంట్ లతో కలిసి ముమ్మరంగా సీజనల్గా వచ్చే అంటూ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారు.

# గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలను నివారించాలి

- పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్..
- పి.వై.ఎల్ ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలో ప్రభాత బేరి..




**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 22,23 జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గార్ల మండల కేంద్రంలో పి.వై.ఎల్ ఆధ్వర్యంలో ఉదయం ఆరు గంటల నుండి ఏడు గంటల వరకు ప్రభాత బేరీ నిర్వహించారు. ఇంక్విలాబ్ జిందాబాద్, మహిళలపై దాడులు అరికట్టాలి, డ్రగ్స్, గంజాయి, మద్యపానం నిషేధించాలి, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలి అనే నినాదాలతో హోరెత్తించారు. ఈసందర్భంగా పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జి. సక్రు లు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో గంజాయి, మద్యపానం, మాదక ద్రవ్యాలను నివారించడంలో పూర్తిగా పాలకులు విఫలం అయ్యారనీ రోజురోజుకూ యువత చెడు వ్యసనాలకు గురవుతున్నారని మానవీయ విలువలను విస్మరించి చెడు ప్రలోభాలకు ఆశపడి జీవితాలను కోల్పోతున్నారని విచ్చలవిడిగా మద్యం అమ్మకాల మూలంగా ప్రతి వంద మంది యువతులలో యాభై శాతం తమ జీవిత భాగస్వాములను కోల్పోతున్నారని మరో వైపు మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు, హత్యలు, హత్యాచారాలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్ ఘటనపై ఇప్పటి వరకు ఎలాంటి విచారణ చేపట్టకపోవడం, నిందితులను అరెస్టు చేయక పోవడం పాలకుల అసమర్థ విధానాలకు నిదర్శనం అని మండిపడ్డారు చిన్న పిల్లల నుండి పండు ముదుసలి వరకు వేధింపులకు గురవుతున్నారని 23 లక్షల కేసులు నమోదు అయితే అందులో 30 కేసులు మాత్రమే పరిష్కారం అయ్యాయని ప్రభుత్వ రికార్డులు చెప్తున్నాయని దుయ్యబట్టారు. తక్షణమే మద్యపాన నిషేదం చేపట్టాలని, డ్రగ్స్, గంజాయి, లాంటి మాదక ద్రవ్యాలను పూర్తిగా నివారించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటటం లేదని మండిపడ్డారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభాత భేరి ర్యాలీలో పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనమాల సత్యం, సహాయ కార్యదర్శి పర్శిక రవి, కోశాధికారి దరవత్ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు సామ పాపయ్య, బండమీద నర్సయ్య, ఆంజనేయులు, నాయకులు ముసలి సతీష్, బండి రవి, మామిడోజు వెంకటేశ్వర్లు, కల్తీ ప్రమోద్, రాజేష్, బందారు వెంకన్న, పవన్, సాగర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు...

# మల్లు నందిని చేతుల మీదుగా సైకిళ్లు పంపిణీ

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఈరోజు సాయంత్రం విద్యార్థులకు సీఈవో ఫార్చ్యూన్ ఫండ్ మరియు ఎస్2 టెక్ సెయింట్ లూయిస్ USA వారిచే అందించ బడిన 3.5 లక్షల విలువ గల 24 సైకిల్ లను ఆగ్రామ మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నందిని విక్రమార్క గారు మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయాలనే తపనతో పని చేస్తున్న మాజీ సర్పంచ్ సంధ్య వంశీకృష్ణల ను అభినందించారు.దాతల సహాయంతో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామాన్ని దినదిన అభివృద్ధి పథంలో నడిపించడం తమలో ప్రజలకు సేవ చేయాలని అంకిత భావం తెలుస్తుందని అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధి పథంలో నడిపించే ందుకు కృషి చేయాలని కోరారు. విద్యార్థుల కు సైకళ్లను పంపిణీ చేయడానికి సహకరిం చిన దాతలకు వారి తరపున కృతజ్ఞతలను తెలియజేశారు.భట్టి విక్రమార్క గారు డిప్యూటీ సీఎంగా ఉండడంతో మధిర నియోజకవర్గానికి 1000 కోట్లు నిధులు మంజూరు తో మధిర నియోజకవర్గం ప్రతి మారుమూల పల్లెల యొక్క స్థితిగతులు మారబోతున్నట్లు తెలియజేశారు.ఆంధ్ర





సరిహద్దు ప్రాంతమైన చిలుకూరు గ్రామాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయడానికి అలాగే స్కూల్లో ఉన్న ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సైకిల్ దాతలు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,కౌన్సిలర్ ధని కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్,పాటిబండ్ల సత్యంబాబు,తూమటి నవీన్ రెడ్డి,దుంప వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు,నాయకులు సందీప్,చక్రి,మధిర మండల ఎస్టి సెల్ అధ్యక్షులు బాణావత్ వెంకటరమణ నాయక్,కోట దేవిడ్,బిట్ర ఉద్దండయ్య, కర్ణాటక రామారావు,కర్లపూడి వాసు,సత్యనారాయణ రెడ్డి, రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ నాయకులు, ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# బుడగ జంగాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** పొట్ట కూటి కోసం సంచార జీవితం గడుపుతున్న బుడగ జంగాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, భూక్య హరి నాయక్ లు డిమాండ్ చేశారు. మండలంలోని ముల్కనూరు పంచాయతీ గుంపెళ్లగూడెం గ్రామంలో బుడగ జంగాల కాలనీ లో పలు సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో శు క్రవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విషజ్వరాల ప్రభావం అధికంగా ఉన్న తరుణంలో దోమల మందు కొట్టాలని,రోడ్లు బురద మాయం గా ఉండి నడవ లేని స్థితిలో ఉన్నాయని సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.విషపురుగులతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని పరిశుభ్రంగా చేయించాలని, డ్రైనేజీ లు అసంపూర్తిగా,విధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బుడగ జంగాలకుకుల ధృవీకరణ



పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణలో బుడగ జంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.అధ్యయనం చేసిన సమస్యలపై ఈ నెల 29న తహశీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు ప్రవీణ్, కుల పెద్దలు సాయిరాం, సమ్మయ్య,యం.వీరన్న, బి.వెంకటేష్, సమ్మయ్య,కె.లక్ష్మయ్య, రమేష్, కోటయ్య, కొండయ్య, మారయ్య తదితరులు ఉన్నారు..